ఇసుక మాఫియాపై కఠిన చర్యలు : సీపీ

వర్ధన్నపేట: ల్యాబర్తి శివారులో ఇసుక డంప్‌లను పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

వర్ధన్నపేట, ఫిబ్రవరి 12: ఆకేరువాగు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా హెచ్చరించారు. మండలంలోని ల్యాబర్తి శివారు ఆకేరువాగులో ఇసుక డంపింగ్‌లను బుధవారం ఆయన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాతావరణ సమతుల్యత, భూగర్భ జలాలను పరిరక్షించుకునేందుకు గతంలోనే ప్రభుత్వం వాల్టా చట్టాన్ని తయారు చేసిందన్నారు. కానీ, కొందరు అక్రమార్కులు ఆకేరువాగు నుంచి అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. దీని నివారణకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇష్టారాజ్యంగా ఇసుకను తరలించడంతో భూగర్భ జలాలు అడుగంటి సాగునీటికి రైతులు, తాగునీటికి ప్రజలు ఇబ్బందులకు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఇసుక రవాణాను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఆయన వెంట స్థానిక ఏసీపీ అంబటి నర్సయ్య, ఎస్సై చందర్, రాజు ఉన్నారు.

ఇసుక అమ్మకాలు నిషేధం

నల్లబెల్లి: మండలంలో ఇసుక అమ్మకాలను నిషేధించినట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు అనుమతి లేకుండా ఇసుక విక్రయాలు చేపట్టినా, ఇసుకను డంపింగ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నిర్దేశిత లక్ష్యం సాధించకుంటే చర్యలు

కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, ఫిబ్రవరి 12: పన్నుల వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాలను సాధించకుంటే చర్యలు తప్పవని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హెచ్చరించారు. బుధవారం కార్పొరేషన్‌లో పన్నుల విభాగం అధికారులతో పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పన్నుల వసూళ్ల పురోగతి ఆశాజనకంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే వారంలోగా వసూళ్లలో పురోగతి లేకుంటే ఉపేక్షించేది లేదన్నారు. రోజూ పన్ను వసూళ్లపై డిప్యూటీ కమిషనర్లు దృష్టి సారించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పన్నుల వసూళ్ల తీరును పరిశీలించాలన్నారు. పన్నుల వసూళ్ల లక్ష్యం రూ. 117.34 కోట్లు కాగా, ఇప్పటి వరకు రూ. 48.27 కోట్లు వసూలు చేసినట్లు అధికారులు వివరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, రవీందర్, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, ఆర్‌వోలు షహజాదీ బేగం, శ్రీనివాస్, యూసుఫొద్దీన్ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా నిర్మూలనకు కృషి చేయాలి

నర్సంపేట ఆర్డీవో ఉమారాణి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీవో ఉమారాణి

నర్సంపేట, ఫిబ్రవరి 12: మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నర్సంపేట ఆర్డీవో ఉమారాణి కోరారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రతిభ, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఎఫ్ ఎంఎం, ఐజేఎం సంస్థల సహకారంతో రూపొందించిన వాల్ పోస్టర్లను ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు మోసపూరిత మాటలను నమ్మొద్దన్నారు. ఆపద సంభవించినప్పుడు టోల్‌ఫ్రీ నంబర్లు 1930, 181, 1098, 112లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ప్రతిభా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, వెంకటాచారి, నరేశ్, వెంకట్ పాల్గొన్నారు.

ప్రయాణికులకు ఇబ్బందులు కలుగొద్దు : ఏసీపీ

సూచనలు చేస్తున్న ఏసీపీ కిరణ్‌కుమార్

దుగ్గొండి, ఫిబ్రవరి 12: వచ్చే నెల 14న కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఉన్నట్లు నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గిర్నిబావి సెంటర్‌లో ప్రభ బండ్ల ఊరేగింపులో భాగంగా వరంగల్–నర్సంపేట రహదారిపై ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. బుధవారం ఆయన గిర్నిబావి సెంటర్‌లో ట్రాఫిక్ దారి మళ్లింపుపై పోలీసులతో చర్చించారు. అనంతరం దుగ్గొండి రోడ్డు, చాపలబండ రోడ్డులో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట దుగ్గొండి సీఐ, నెక్కొండ సీఐలు సాయిరమణ, రమణకుమార్, ఎస్సైలు నీలోజు వెంకటేశ్వర్లు, గోవర్ధన్, రఘుపతి, మహేందర్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

WANTED

★ Wanted PRO's / Agents for MBBS, B.Tech Abroad Admissions. Contact Immediately Cell: 8121554649
NTW-326594

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఎక్కడి విచారణ అక్కడే..

- వరంగల్ డీఎంహెచ్‌వోలో నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం
- నిజాలు నిగ్గు తేల్చేందుకు ముందుకు పడని అడుగులు
- యూనివర్సిటీ, సీపీకి లేఖలు రాసి ఊరుకున్న అధికారులు
- నెలలు గడుస్తున్నా పట్టించుకోని వైనం

వరంగల్ చౌరస్తా, ఫిబ్రవరి 12: వైద్య, ఆరోగ్య శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారంపై చేపట్టిన విచారణ 'ఎక్కడి గొంగడి అక్కడే' అన్న చందంగా తయారైంది. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న డైక్ సెంటర్ కేంద్రంగా విధులు నిర్వర్తిస్తున్న ఓ వ్యక్తి నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం సాధించినట్లు ఆరోపణలు రావడంతో కలెక్టర్ సత్యశారద విచారణకు ఆదేశించారు. వరంగల్ డీఎంహెచ్‌వో నేతృత్వంలోని అధికారుల బృందం ఆ ఉద్యోగి ధ్రువపత్రాలను సిక్కిం యూనివర్సిటీకి మెయిల్ చేసి విచారణకు సహకరించాలని కోరింది. అయితే లెటర్ హెడ్‌పై లేదా పోలీస్ అధికారులు ద్వారా విచారణను కోరాలని యూనివర్సిటీ అధికారులు చెప్పడంతో స్పందించిన అధికారులు ఈ విషయమై వరంగల్ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు. నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు విచారణలో ఎలాంటి అడుగు ముందుకు పడలేదు. యూనివర్సిటీకి, పోలీస్ కమిషనర్‌కు అధికారులు లేఖలు రాసి చేతులు దులుపుకున్నారు. నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తితో పాటుగా మరికొందరు విచారణను అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైద్య, ఆరోగ్య శాఖలో 75 మంది వరకు నకిలీ సర్టిఫికెట్లతో విధులు నిర్వర్తిస్తున్నట్లు ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు. అయితే ప్రస్తుత విచారణ విషయం తేలేంతవరకు మిగతా వారిపై చర్యలు చేపట్టలేమి అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సర్టిఫికెట్లు అసలువా? నకిలీవా? అనేది తేల్చాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు.

తోపనపల్లిలో మహిళా రైతు సదస్సు

నెక్కొండ, జనవరి 12: మండలంలోని తోపనపల్లి రైతు వేదికలో బుధవారం మహిళా రైతు సదస్సు నిర్వహించారు. మైరాడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. రైతులు సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో రత్నమాల, రైతు సదస్సు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కె.శ్రీనివాస్, ఎన్ఎస్‌యూ వైస్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ ఈదునూరి ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో హరీశ్‌రెడ్డి మొక్క నాటారు.

కోటలో విద్యార్థుల సందడి

ఖిలావరంగల్, ఫిబ్రవరి 12: చారిత్రక నేపథ్యం కలిగిన ఓరుగల్లు కోటలో విద్యార్థుల సందడి నెలకొంది. బుధవారం రాష్ట్ర నలుమూలల నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కోటకు తరలివచ్చారు. కీర్తితోరణాలు, ఖుష్‌మహల్, ఏకశిలా చిల్డ్రన్స్ పార్కులో ఎక్కడ చూసినా విద్యార్థులు కేరింతలు కొడుతూ ఎంజాయ్ చేశారు.

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో విద్యార్థులు

కేవీకేను సందర్శించిన విద్యార్థులు

కరీమాబాద్, ఫిబ్రవరి 12: మామునూరులోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని నెక్కొండకు చెందిన విద్యార్థులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కేవీకే శాస్త్రవేత్తలు వ్యవసాయంపై అవగాహన కల్పించారు. నూతన పద్ధతుల్లో చేపడుతున్న వ్యవసాయ పద్ధతులు, కోళ్ల పెంపకంపై వివరించారు. వ్యవసాయంలో వాడే పనిముట్ల పనితీరును విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు వ్యవసాయ రంగంపై అవగాహన పెంచుకోవాలని కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న అన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సౌమ్య, అరుణజ్యోతి, రాజు, సాయికిరణ్, సాయిచంద్ శుశ్రుత్, కేవీకే సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కరీమాబాద్, ఫిబ్రవరి 12: మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'భారతదేశంలో బాలికల విద్య ప్రాముఖ్యత' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు మండల పరశురాములు తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో పోటీలు ఉంటాయని, 10వ తరగతి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యార్థులు పాల్గొనవచ్చని సూచించారు. విద్యార్థులు రాసిన వ్యాసాలను మార్చి 5లోగా కొరియర్ లేదా పోస్టు ద్వారా వరంగల్ జిల్లా రంగశాయిపేటలోని 18-1-16/2/1 చిరునామాకు పంపించాలని కోరారు. వివరాలకు 9849208279 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నేడు రాజకీయ పార్టీలతో సమావేశం

నర్సంపేట/సంగెం, ఫిబ్రవరి 12: నర్సంపేట, సంగెంలోని మండల పరిషత్ కార్యాలయాల్లో గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవోలు రవీందర్, అంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ల అమరిక, పబ్లికేషన్ అభ్యంతరాలపై చర్చించనున్నట్లు తెలిపారు. నాయకులు హాజరు కావాలని కోరారు.

ధర్నా చేస్తున్న ఆలయ అర్చకులు

'దాడి చేసిన నిందితులను శిక్షించాలి'

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 12: అర్చకుడిపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం తెలంగాణ అర్చక సమాఖ్య నగర శాఖ అధ్యక్షుడు వరయోగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరంగల్ స్టేషన్‌రోడ్డులోని గోవిందరాజస్వామి ఆలయ ముఖద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రధాన కార్యదర్శి తనుగుల రత్నాకర్, నగర శాఖ కార్యదర్శి లంకా శివకుమార్, కార్యవర్గ సభ్యులు శంబులింగం, ప్రసాద్, మురళీకృష్ణ, లక్ష్మణస్వామి, సంతోష్, అనిల్ పాల్గొన్నారు.

గీసుగొండ: హాజరు పట్టికను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఎం

ప్రజలకు అందుబాటులో ఉండాలి

గీసుగొండ, ఫిబ్రవరి 12: ప్రజలకు పీహెచ్‌సీ, పల్లె దవాఖాన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు సూచించారు. గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బంది దవాఖానకు ఆలస్యంగా వస్తున్నారని ఫిర్యాదులు అందుతున్నాయని, పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ఆయన వెంట వైద్యాధికారి అరుణ్‌కుమార్, బాక్టర్ వేదవి, సీహెచ్‌వో మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

కాశీబుగ్గ: వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సాంబశివరావు అన్నారు. వరంగల్ 18వ డివిజన్‌లోని బస్తీ దవాఖానను సందర్శించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానలను ప్రభుత్వం ప్రజల ఆరోగ్య అవసరాల కోసం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సిబ్బంది సమయపాలన పాటించి పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అరుణ్‌కుమార్, వేదవి, డెమో అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎనుమాముల మార్కెట్ కార్యదర్శిగా రెడ్యా

కాశీబుగ్గ, ఫిబ్రవరి 12: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇన్‌చార్జి సెక్రటరీగా గుగులోత్ రెడ్యా నియమితులయ్యారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న నిర్మల ఇటీవల సస్పెండ్ అయ్యారు. ఆమె స్థానంలో తాత్కాలికంగా నర్సంపేట మార్కెట్ కమిటీ సెక్రటరీ రెడ్యా బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

చార్‌బౌళి మీసేవ కేంద్రానికి వచ్చిన ప్రజలు

మీసేవ కేంద్రాల్లో రేషన్‌కార్డుల కోసం క్యూ

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 12: వరంగల్‌లోని పలు మీసేవ కేంద్రాల్లో రేషన్‌కార్డుల కోసం ప్రజలు క్యూ కడుతున్నారు. ఇటీవల ప్రకటించిన రేషన్‌కార్డుల జాబితాలో పేర్లు లేని వారు మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం నూతన రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని తెలపడంతో రెండు రోజుల నుంచి ప్రజలు సమీపంలోని మీసేవ కేంద్రాలకు ఉదయం నుంచే చేరుకొని దరఖాస్తులు చేసుకుంటున్నారు. అయితే, గత ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి పరిస్థితి ఏమిటని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారికి తప్పకుండా రేషన్‌కార్డు వస్తుందా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

102 సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

వర్ధన్నపేట, ఫిబ్రవరి 12: ఏళ్ల తరబడి గర్భిణులకు సేవలందిస్తున్న 102, అమ్మఒడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని 102 సిబ్బంది సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను బుధవారం హైదరాబాద్‌లో కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గీసుగొండ, ఫిబ్రవరి 12: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. నందనాయక్‌తండాకు చెందిన వెంకటేశ్, కొమ్మాల నుంచి గిర్నిబావి వైపు బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో సూర్యతండా వద్ద వెనక నుంచి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కార్తీక్ వేగంగా ఢీకొట్టాడు. దీంతో ఇద్దరికి గాయాలు కాగా, వారిని నర్సంపేట ఆసుపత్రికి తరలించారు.

ఎస్సారెస్పీ కాల్వలో మృతదేహం

పర్వతగిరి, ఫిబ్రవరి 12: కొంకపాక శివారు తీగరాజుపల్లి క్రాస్ వద్ద ఎస్సారెస్పీ కాల్వలో గుర్తుతెలియని పురుషుడి మృతదేహం కొట్టుకొచ్చిందని ఎస్సై బోగం ప్రవీణ్ తెలిపారు. వివరాలకు 8712685242, 8712685028 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఆర్థిక అంశాలపై అవగాహన అవసరం

పర్వతగిరి, ఫిబ్రవరి 12: విద్యార్థులకు ఆర్థికాంశాలపై అవగాహన ఎంతో అవసరమని పంజాబ్ నేషనల్ బ్యాంకు మేనేజర్ ఎల్.జనార్దన్ తెలిపారు. మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో బుధవారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పీఎంశ్రీ యోజన ఫేస్–2లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. బ్యాంకింగ్, సేవింగ్స్, యూపీఐ, డిజిటల్ పేమెంట్స్‌పై అవగాహన కల్పించారు.

బీఆర్ఎస్ అంటే స్కీమ్‌లు.. కాంగ్రెస్ అంటే స్కామ్‌లు

రుణమాఫీ బూటకం, రైతు భరోసా నాటకం

పెద్దిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బానోత్ సారంగపాణి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సారంగపాణి

నల్లబెల్లి, ఫిబ్రవరి 12: బీఆర్ఎస్ అంటేనే స్కీమ్‌లని, కాంగ్రెస్ అంటే స్కామ్‌లని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో బూటకపు వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్.. హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పథకాలు అమలు చేయడం చేతకాక పూటకో మాట మాట్లాడుతూ వాయిదాల పర్వాన్ని కొనసాగిస్తున్న రేవంత్‌రెడ్డి సర్కార్‌ను ప్రతిపక్ష నేతగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అడుగడుగునా నిలదీస్తారని స్పష్టం చేశారు. నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన పెద్దిని విమర్శించే నైతికహక్కు కాంగ్రెస్ కార్యకర్తలకు లేదన్నారు. కాంగ్రెస్ చేసిన రుణమాఫీ బూటకమని, రైతు భరోసా స్థానిక ఎన్నికల నాటకమని ఎద్దేవా చేశారు. వంద రోజుల్లో ప్రతి హామీనీ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ కొత్త డ్రామాలకు తెరలేపడాన్ని ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద నర్సంపేట నియోజకవర్గంలో పెద్ది 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు మంజూరు చేయిస్తే, అట్టి నిధులను వెనక్కి పంపిన చరిత్ర కాంగ్రెస్‌ది అని విమర్శించారు. మండలంలోని కన్నారావుపేటలో సర్వే నంబర్ 58లోని 54 ఎకరాల్లో మాజీ ఎమ్మెల్యే పెద్ది హార్టికల్చర్ రీసర్చ్ సెంటర్ మంజూరు చేయిస్తే.. ఆ పనులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నేటికీ ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. నేడు నర్సంపేట డివిజన్‌కు ఒక్క స్కీం కూడా లేకుండా అసమర్థ పాలన కొనసాగిస్తుండడం దొంతికే చెల్లిందన్నారు. ముఖ్యమంత్రితో సఖ్యత లేని ఎమ్మెల్యే నియోజకవర్గానికి ఏం ఒరగబెడతారని ప్రశ్నించారు. పెద్దిపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్, కార్యదర్శి కోటిలింగాచారి, ఇంగ్లి శివాజీ, మాజీ సర్పంచ్‌లు రాజారాం, మోహన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, సారయ్య, రాంబాబు, శ్రీనివాస్, భట్టు సాంబయ్య, ప్రకాశ్, నవీన్ పాల్గొన్నారు.

సదానందం కుటుంబాన్ని పరామర్శిస్తున్న వినోద్‌కుమార్, చల్లా

సదానందం కుటుంబానికి పరామర్శ

గీసుగొండ, ఫిబ్రవరి 12 : ఇటీవల వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతం సదానందం తల్లి వెంకటలక్ష్మి మృతి చెందింది. బుధవారం మొగిలిచెర్లలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

వెంకటలక్ష్మికి నివాళులర్పిస్తున్న బండా ప్రకాశ్

రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్‌కు జరిమానా

బిర్యానీ సెంటర్ నిర్వాహకులకు జరిమానా విధిస్తున్న సిబ్బంది

కరీమాబాద్, ఫిబ్రవరి 12: వరంగల్ మహానగరపాలక సంస్థ సిబ్బంది తనిఖీల్లో భాగంగా ఆహార పదార్థాలను నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఫోర్టురోడ్డులోని రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్ నిర్వాహకులకు బుధవారం రూ. 20 వేల జరిమానా విధించారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌రాజ్, హెల్త్ అసిస్టెంట్ నరేశ్ పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 12: గ్రామీణ ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పీహెచ్‌సీ వైద్యుడు కిరణ్‌రాజ్ సూచించారు. బుధవారం మండలంలోని నారాయణతండా, మల్లంపల్లిలో డెంగ్యూ కేసులు నమోదు కావడంతో పరిసరాల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. ప్రతి కుటుంబం దోమ తెరలు వాడాలన్నారు. వారంలో ఒకరోజు ప్రజలు డ్రై డే పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌సీవో సాంబయ్య, సీహెచ్‌వో సలోమి, మనోజ్, రహమాన్, చాణక్య పాల్గొన్నారు.

యూరియా వినియోగం తగ్గించాలి

గీసుగొండ, ఫిబ్రవరి 12: మక్కజొన్న పంటలో రైతులు యూరియా వినియోగం తగ్గించాలని ఏవో హరిప్రసాద్‌బాబు సూచించారు. గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచెర్లలో డిజిటల్ సర్వేలో భాగంగా పేనుబంక సోకిన మక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు చేశారు. ఉష్ణోగ్రత 30 డిగ్రీలు దాటితే పెనుబంక దానికదే అంతరిస్తుందన్నారు.

'వారికి ఓంకార్ పేరు ఉచ్చరించే అర్హత లేదు'

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 12: పార్టీ సిద్ధాంతాలను వదిలి, ఆశయాలను తుంగలో తొక్కి నమ్మిన పార్టీని, ప్రజలను మోసం చేసి బహిష్కరణకు గురైన వ్యక్తులకు ఓంకార్ పేరును ఉచ్చరించడానికి అర్హత లేదని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఓంకార్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో అభిప్రాయ భేదాల కారణంగా విడిపోయిన కమ్యూనిస్టులను ఏకం చేయడానికి ఎంసీపీఐని స్థాపించిన మద్దికాయల ఓంకార్ ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ రైతు సంఘం పేరుతో వసూళ్లకు పాల్పడిన మోర్తాల చందర్‌రావు, సింగతి సాంబయ్యను పార్టీ బహిష్కరించిందని గుర్తుచేశారు. అయితే, అక్రమ దారిలో పొట్ట నింపుకోవడానికి ఓంకార్ పేరును స్మరిస్తున్న వారిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో ఎంసీపీఐ(యూ) నాయకులు పెద్దారపు రమేశ్, హంసారెడ్డి, గోనె కుమారస్వామి, రవి, ప్రతాప్, రవీందర్, వెంకన్న, జగదీశ్వర్, నగేశ్ పాల్గొన్నారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

శిక్షణను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

ఖిలావరంగల్, ఫిబ్రవరి 12: వరంగల్–ఖమ్మం–నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికను ఎల